# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 16


# మరొక తొమ్మిదిమంది మంత్రులకు ఉద్వాసన?

(మా రాజకీయ పరిశీలకుడు)

రెండు నెలలకే ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య రెండోసారి కత్తెర పట్టుకోవలసివస్తున్నది. అంటే రెండవపర్యాయం మంత్రివర్గం కుదింపుకు ముఖ్యమంత్రి పూనుకోవలసివస్తున్నదన్నమాట. ఎవరికైనా కష్టతరము, బాధాకరమైన పని ఇది.

మంత్రివర్గం తగ్గింపు మరొకసారి జరగడం ముఖ్యమంత్రి తనంతట తాను చేస్తున్న పనా? లేక, హైకమాండు ఆదేశం వల్ల చేయవలసివస్తున్నదా? అనే ప్రశ్న ఒకటి వుంది. అగ్రనాయకత్వం ఆదేశం పైనే జరుగబోతున్నట్లు విషయజ్ఞులంటున్నారు. అసలు ఫిబ్రవరిలో తగ్గింపుకు పూనుకున్నపుడు మంత్రివర్గ సంఖ్యను ఏ పరిస్థితుల్లోనూ 38 కు మించనివ్వవద్దని హైకమాండు ఆదేశించిందట. కాని శాసనసభ బడ్జెటు సమావేశాలు ప్రారంభం కానున్నందువల్లను, ఒకేసారి పాతికమందిని తీసివేసినందువల్ల పార్టీలో తనపరిస్థితి అస్తవ్యస్తం అవుతుందేమోననే భయసందేహాలవల్ల అంజయ్యగారు అగ్రనాయకత్వాన్ని ప్రాధేయపడి 46 మందిగల మంత్రివర్గానికి అనుమతి తెచ్చుకున్నారని వదంతి. ఇప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ అంజయ్యగారిని ప్రత్యేకంగా పిలిపించి మంత్రివర్గం తగ్గింపు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా గట్టిగా చెప్పారని అనుకొంటున్నారు. అందువల్ల మంత్రివర్గాన్ని మరొమారు తగ్గించడం ముఖ్యమంత్రికి అనివార్యమైంది. కౌలాలంపూర్ నుండి తిరిగి రాగానే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో నిమగ్నులు కావచ్చునను కొంటున్నారు.

తగ్గించవలసింది వుంది. ఈసారి ఎంత మందిని తీసివేస్తారు? ఎవరెవరికి ఉద్వాసన చెప్తారు? ముఖ్యమైన విషయమిది. మంత్రులను చావుబ్రతుకుల మధ్య ఊగులాడించే ముఖ్యవిషయం ఇది.

తొమ్మిదిమందికి ముఖ్యమంత్రి ఉద్వాసన చెప్పవలసిరావచ్చునని రాజకీయ పరిశీలకులూహిస్తున్నారు. అంజయ్యగారి అభీష్టపు సంఖ్య తొమ్మిది కాబట్టి తొమ్మిదిమందిని తొలగిస్తే, మంత్రులు 38 మందికి తగ్గడమే కాకుండా ముఖ్యమంత్రి లక్కీ నెంబరు కూడా వచ్చినట్లవుతుంది. ఆ కారణంగానే తొమ్మిది మంది తొలగింపబడవచ్చు ననుకోవడం జరుగుతున్నదేమో? తగ్గింపబడే వారి సంఖ్య ఎంతైతేనేమి, తగ్గింపుమాత్రం ఖాయమనే భావింపబడుతున్నది.

తొలగింపుకు గురికాబోయే ఆ తొమ్మిది మంది దురదృష్టవంతులెవరు? అదే ఎవ్వరూ చెప్పలేకున్నారు. కేవలం ఊహించుకోవడం తప్ప దీనికి ఆధారాలేమీ దొరకవు. కాని బహుళ వ్యాప్తంగా

—కొరవ 6 వ పేజీలో

ఎప్పుడు?
శాసనసభ
సమావేశానికి
ముందా? వెనుకా?





జమీన్ రైతు

## స్వర్ణోత్సవం

**24-4-81 తేది సా. 5 గంటలకు**

శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మంటపం
(దర్గామిట్ట - నెల్లూరు)



ప్రారంభకులు
శ్రీ కె. సి. అబ్రహాం
గవర్నరు - ఆంధ్రప్రదేశ్

జమీన్ రైతు స్వర్ణోత్సవ సంచిక
ఆవిష్కరణ
డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

'జమీన్ రైతు' స్థాపక సంపాదకులు
స్వర్గీయ వెంకటరామానాయుడు చిత్రపటావిష్కరణ
ఆచార్య రంగా

సభాధ్యక్షులు
శ్రీ ఎ. జనార్ధనరెడ్డి
( రెవిన్యూశాఖామాత్యులు )

ఇది మహోత్సవం కాదు; మీది, అంటే పాఠకులది. ప్రతిఒక్కరూ రావాలి, ఈ యాభై యేళ్ళ బంగారు పండగలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలి. ఇదే మా ఆకాంక్ష, ఆహ్వానం!



ప్రధాన మంత్రి ఇందిరాగాంధి

# ఉగాది ఉషోదయం
# తెలుగునాట
# శుభోదయం



ముఖ్యమంత్రి అంజయ్య

ఉగాది నూతన సంవత్సరం తెలుగు ప్రజలలో
నూతన ఆశలను చిగురింపజేస్తూ
కొత్త విజయాలకు నాంది పలుకుతుంది.

వైభవ ప్రాభవాలతో వెలుగులు విరజిమ్మిన సుసంపన్నమైన
నిరంతర స్రవంతి మన తెలుగు సంస్కృతి సమైక్యతా
పునాదులపై నిర్మింపబడింది.

పురాణ, ఇతిహాసాలతో విరాజిల్లుతూ దాక్షారామం, శ్రీశైలం,
కాళేశ్వరం, త్రిలింగాల మధ్య వెలసిన ఆంధ్రప్రదేశ్
సౌభాగ్య సంపదల మార్గంలో ముందడుగు వేస్తోంది.

రాష్ట్రంలో ప్రజలకు మరింత ఎక్కువ ఉపాధి సౌకర్యాలు సమకూరుస్తూ
పారిశ్రామికీకరణ వేగాన్ని పుంజుకుంటోంది.

రైతులు తమ ఉత్పత్తులకు ఇప్పుడు గిట్టుబాటు ధర
పొందుతున్నారు. పంటల భీమా పథకం, ప్రకృతి వైపరీత్యాలవల్ల
కలిగే కష్టాల నుంచి వారిని ఆదుకుంటుంది.

తెలుగునాడు కళలకు కాణాచి. అనాది నుంచి ఇక్కడ సాహిత్యం,
లలిత కళలు మూడు పూవులు-ఆరు కాయలుగా విలసిల్లాయి.
సౌందర్య విలసితమైన శిల్పకళ నిర్మాణ కౌశలం తెలుగు సంస్కృతిని
విశిష్ట రీతిలో తీర్చిదిద్ది ప్రత్యేకతను సంతరింపజేస్తూ
మనస్సులను ఆకట్టుకుంటాయి.

ఈ పవిత్ర శుభసమయంలో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి.
ప్రజల సంక్షేమానికి మనమంతా పునరంకితమవుదాం.
ఆనందదాయకమైన ఉగాది పండుగ మీకు
సంతోష, సౌభాగ్య సంపదలను సమకూర్చాలి.

సమాచార, పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్.

Lr No. 13071 / Advt. / C1 / 81.  Date 7-4-1981.

---

రాయవరపు శంకరయ్య
అండ్ సన్స్
క్లాత్ మర్చంట్స్
ట్రంకురోడ్డు-నెల్లూరు ఫోన్-138

14-4-81 నజరిగిన వేలంపాట చీట్లు పాట(?) లో గెలుపొందినవారి వివరములు.

గ్రూపు నెం. 26 డ్రా నెం. 12 గెలుపొందిన నెం. 68 మైపూరు కోటయ్య ఐ. టి. ఐ (క్వార్టర్)

గ్రూపు నెం. 27 డ్రా నెం. 7 గెలుపొందిననెం. 77 వి రంగనాయకమ్మగారు 8/216, రంగనాయకులపేట నెల్లూరు.

గ్రూపు నెం. 28 డ్రా నెం. 4 గెలుపొందిన నెం. 157 ఏ. యస్. శశికుమార్ రాజేంద్రనగర్ నెల్లూరు

గ్రూపు నెం. 29 డ్రా నెం. 2 గెలుపొందిన నెం. 22 కె. ఏహెచ్. 16/842/2/బి. జవహర్‌లాల్‌రోడ్డు నెల్లూరు.

N. B.:- 1) ప్రతినెల 18 వ తేదీలోపల డ్రా మొత్తము చెల్లించవలెను. అట్లు చెల్లించనివారి నెంబర్లు డ్రాలో వేయబడవు. 2) 30 వ గ్రూపు మొదలుపెట్టినాము వెంటనే నెంబరుగా చేరండి.

---

BEFORE THE MOTOR
ACCIDENT CLAIMS
TRIBUNAL ONGOLE
(Addl. Dt. Judge Ongole)
O. P. 171/79

ఎ పున్నారావు వగైరా —పిటీషనర్లు.
The V. I. F. & G. I. G. Ltd. వగైరాలు —రెస్పాండెంట్లు.

1. ఎన్ వెంకటసుబ్బారెడ్డి S/o పిచ్చిరెడ్డి హౌస్ నెం. 147, వార్డు నెం. 4.
మూలుందపురం నెల్లూరు — 2.
2. సయ్యద్ అబ్దుల్ కరీము S/o రహంతుల్లా సాహెబ్ హౌస్ నెం. 4/147,
నవాబ్‌పేట, నెల్లూరు — 2.

పై నెంబరు పిటీషన్‌లో రెండు, మూడు రెస్పాండెంట్లు అయిన మీరు బుద్ధిపూర్వకముగా నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున 16-6-81 తేదికి వాయిదా వేసినారు. సదరు తేదిన ఉ. 10-30 గంటలకు మీకుగల అభ్యంతరాలు స్వయముగా గాని, అడ్వకేటుద్వారాగాని తెలుపుకొనేది. లేనిచో మీ పరోక్షములో విచారించి తీర్మానించబడును.

—ఎం. కృష్ణారెడ్డి
అడ్వకేటు.

---

## ప్రకటన
టింబరు మర్చంట్సు
అసోసియేషన్
సంతపేట - నెల్లూరు.
రిజిష్టరు నెం. 18/63

మా అసోసియేషన్‌లో గుమాస్తాగా పని చేయుచుండిన జి. శ్రీనివాసరావు ను వారిని 1-4-1981 తేదీనుండి సర్వీసు నుండి నిలిపివేయడమైనది.

కావున సభ్యులందరును, మరియు ఇతరులున్ను అసోసియేషన్ తాలూకుగాని Wood Complex ను గురించిన అప్లికేషన్లుగాని, రుసుములుగాని, మరియేవిధమైన చందాలుగాని, వారివద్ద యివ్వకూడదని కోరడమైనది.

మరియు యిప్పటివరకు యిచ్చిన చందాలు, ప్రెసిడెంటుగాని, సెక్రటరీ గాని, ట్రెజరర్‌గాని సంతకంచేసియుండు రసీదులను మా తిరిగి మే అసోసియేషన్ వారు డాక్యుమెంట్లు, మరియేవిధమైన కమ్యూనిక మా కేలాటి అవాబుదారితేదని తెలియజేయడమైనది.

ప్రెసిడెంట్,
టింబర్ మర్చంట్స్ అసోసియేషన్,
నెల్లూరు.

# స్వర్ణోత్సవ సంచిక

(3వ పేజీ తరువాత)

వింతపోయిన రైతాంగాన్ని విముక్తిచేసే ప్రయత్నమునకి-అంకితమై ప్రారంభమైన పత్రిక.

దానికి దీని కొక చరిత్రవుంది; అది ప్రజలతో ముడిపడివుంది; ప్రజా ఉద్యమంతో పెనవేసుకొనివుంది. ఆ జమీందారీరైతు పుట్టు మేగాదు, అనాటి స్వాతంత్ర్యోద్యమం కూడా 'జమీన్ రైతు'కు ముఖ్యమే. ఈ రెండు ఉద్యమాలకు తన వంతు సేవచేయడానికి 'జమీన్‌రైతు' పుట్టింది-1930 మార్చి 2వ తేదీన.

ఆనాటినుంచి ఈనాటిదాకా - "ఇంత దూరం నడచివచ్చినతర్వాత యాభైఏండ్ల దాటేవేళ, ఒక్కసారి వెనుదిరిగిచూచుకుంటే, గడచిందంతా గతుకులబాటగానే కనిపిస్తుంది. అడుగడుగునా ఎన్నోఆవరోధాలు- రాళ్ళు ముళ్ళు, గుంటలు మిట్టలు, కంచెకంప.... ఎదురుగాలి చిమ్మచీకటి. ఒక్కొక్కసారి ఈ సాహసయాత్ర యింక ముందుకు సాగదేమో వనిపించేటట్టి కలవరపాటు కలిగేది. ఒక్కొక్కసారి దిక్కుదిక్కు తెలియక మౌనంగా తలవంచుకొని వెళ్ళిపోవల్సివచ్చేది. ఇప్పుడొక్కసారి గతాన్ని నెమరువేసుకుంటే ఎన్ని అనభవాలో, ఎన్ని అనుభవాలో ఈ పత్రికాగర్భంలో," వాటి నన్నిట్ని మీముందుంచే ప్రయత్నమే స్వర్ణోత్సవ సంచిక.

పాతికేళ్ళక్రితం, 1954 లో 'జమీన్ రైతు' రజతోత్సవం జరుపుకుంటూ వెలువరించిన ప్రత్యేకసంచికలో రామానాయుడుగారొక వ్యాసం రాశారు. కడుపు చించుకొని వేలమీద పడడానికి 'జమీన్ రైతు' ఎన్నిబాధలు- ఎంత వేదనపడిందీ; తర్వాత పత్రిక అనుభవించిన కష్టాలు, దారిద్ర్యాలు ఆయన స్వయంగా వివరించారు. ఆవ్యాసాన్ని స్వర్ణోత్సవ సంచికలో పునర్ముద్రించాము. 1929 అక్టోబరు 19 తేదీనాడు నెల్లూరుజిల్లా జమీందారీ రైతుసంఘాన్ని స్థాపించడం, పత్రిక ప్రారంభించాలని నిర్ణయించడం, అనాటి జమీందారీ పరిస్థితులు, రైతుల దుస్థితి- అన్నీ చెప్పారందులో.

దొడ్ల రామరెడ్డి, దువ్వూరు రామకృష్ణారెడ్డి, బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, రామానాయుడుగార్లు తదితరుల పూనికతో జిల్లా జమీందారీరైతు సంఘమైతే ఏర్పడిందిగానీ, నాయకత్వంలేదు. దాదాపు ఒక్క సంవత్సరం తర్వాత ఆచార్య రంగాగార్ని మద్రాసునుంచి పిల్చుకొచ్చి నాయకత్వాభిషేకం చేసేదాకా జమీందారీ రైతు ఉద్యమానికి ఊపురాలేదు. 1931 మే నెలలో రంగాగారు ఉద్యమంలో దిగి నాయకత్వం వహించి, జమీందారీరైతుల ఆర్థిక విధానాల ప్రారంభించిన తర్వాతనే ఉద్యమం ఉధృత రూపానికి వచ్చింది. ఆనాటినుంచి ఈనాటిదాకా రంగాగారికీ 'జమీన్‌రైతు'కూ వీడని అనుబంధం. అది వీడని అనుబంధమే కాదు; పుత్ర వాత్సల్యంకూడా. "రామానాయుడుగారి తదనంతరం ఆయన స్నే 'జమీన్‌రైతు' పెద్దగా భావిస్తున్నాం." ఆయన జమీన్‌రైతు ఉద్యమంలో తన తొలిజ్ఞాపకాలను ముచ్చటించారు స్వర్ణోత్సవ సంచికలో.

ఆ ఘటనలను తేదీలతోసహా జ్ఞాపకం పెట్టుకోవడంలో ఎవరైనా డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారికి వెనకేనని చెప్పాలి. గోపాలరెడ్డిగారు ముఖ్యంగా 1937 ఎన్నికల్లో తన విజయానికి 'జమీన్‌రైతు' చేసినకృషి వగైరాలనుగూర్చి చిన్నవ్యాసం రాశారు.

"వెంకటగిరి జమీందారీరైతు ఉద్యమ హోమాగ్నికి 'నేనుసైతం సమిధనొక్కటి ధారపోశానని సగర్వంగా చెప్పుకోగలిగిన నాయకులలో శ్రీ బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డిగారు ఒకరు. ఆయన 'జమీన్ రైతు' పుట్టినదాదిమొదలు, అత్యంత సన్నిహితంగా వుండడమేగాక జమీన్‌రైతు ట్రస్టుబోర్డుకు చాలకాలి అధ్యక్షులుకూడా. ఆయన దాదాపు రెండుదశాబ్దాలపాటు సాగిన జమీందారీరైతు ఉద్యమం, అందులో జమీన్‌రైతు పాత్రనుగూర్చి చాలా విపులంగా రాశారు.

—ఇవీ 'జమీన్‌రైతు'తో యాభయ్యేళ్ల అనుబంధం కల్గిన పెద్దలు స్వర్ణోత్సవ సంచికకు రాసిన వ్యాసాలు. ఇక, మొత్తం స్వర్ణోత్సవ సంచికను ఎనిమిది భాగాలుగా విభజించాము. మొదటిది-పైన పేర్కొన్న పెద్దల వ్యాసాలు. రెండవదిగా 'పోరాట కథలలో మరికొన్ని కెరటాలు'- 'జమీందారీ రైతు ఉద్యమానికి, పత్రికకు సన్నిహితంగా వుండిన ఆనాటి రైతునాయకుల చిరువ్యాసాలు. 'రామానాయుడు గారిని

—తరువాత 8 వ పేజీలో


## నెల్లూరు మూలాపేటలో వేంచేసియుండు

# శ్రీవేణుగోపాలస్వామివారిబ్రహ్మోత్సవములు

**14-4-81 నుండి 24-4-81 వరకు జరుగును.**

సేవార్థులు విచ్చేసి స్వామివారి దర్శనము చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

### — ఉత్సవ కార్యక్రమములు —

| తేది | వారము | ఉదయము | పేట ఉత్సవములు ఉభయకర్తలు | రాత్రి | ఉభయకర్తలు |
|---|---|---|---|---|---|
| 18.4.81 | శనివారము | చప్పరం | హోటల్ వసయుగ, ప్రొ॥ బెజవాడ నాగేశ్వరరావు పూర్ణక్యాంటిన్ ఎదురు వీధి, ట్రంకురోడ్డు నెల్లూరు. | హనుమంతసేవ (నెల్లూరు ఉత్సవము) | శ్రీ కె. సుబ్బారావుగారు బి.ఎ.బి.యల్. అడ్వొకేటు, బ్రాహ్మణవీధి, సంతపేట, నెల్లూరు. |
| 19.4.81 | ఆదివారము | మోహిని | శ్రీ వలగాటి చంద్రశేఖరరెడ్డి, వహాబ్‌పేట - నెల్లూరు. | గరుడసేవ (నెల్లూరు ఉత్సవము) | శ్రీమతి దొడ్ల శంకరమ్మగారు భర్త శ్రీ దొడ్ల శేషారెడ్డిగారు రామమూర్తినగర్ - నెల్లూరు. |
| 20.4.81 | సోమవారం | కళ్యాణము | | మూలవర్ల పూలంగిసేవ కళ్యాణము సా॥ 6 గం॥ ఏనుగు రా॥ 9.00 గం॥ (పేట ఉత్సవం) | శ్రీ అల్లాడివామదేవ B.Sc.BL ,A,C,A, ఆడిటర్-నెల్లూరు లేట్ శ్రీ నూనా వెంకటరెడ్డిగారి దానపత్రము ప్రకారము |
| 21.4.81 | మంగళవారం | రథము | లేట్ నూకల సీతమ్మగారి వీలునామా ప్రకారం శ్రీ పేటేటి సుబ్బరాయులు శ్రేష్టిగారు, చిన్నబజారు, నెల్లూరు. | | |
| 22.4.81 | బుధవారము | వెన్నెలాల ఉత్సవం | కీర్తిశేషులు వేదం పద్మనాభయ్యగారి భార్య శ్రీమతి శేషమ్మగారు C/o శ్రీ వేదం చలపతిరావుగారు ACTO | గుర్రం (పేట ఉత్సవము) | కీర్తిశేషులు శ్రీ పులుగోటి పెంచలరెడ్డిగారి జ్ఞాపకార్థం భార్య శేషమ్మగారు, అర్యశంవారివీధి నెల్లూరు. |
| 23.4.81 | గురువారము | తీర్థవాది | శ్రీ యం. ఆదినారాయణమూర్తిగారు వాసు బుక్ డిపో ట్రంకురోడ్ నెల్లూరు | పొన్నవాహనం (పేట ఉత్సవం) | కీర్తిశేషులు శ్రీ మజ్జిగ సీతారామిరెడ్డి, సుబ్బమ్మవారి కుమారుడు లేట్ శ్రీ దశరథరామిరెడ్డిగారి జ్ఞాపకార్థం కుమారులు శ్రీ మజ్జిగ మల్లికార్జునరెడ్డి, చంద్రమౌళిరెడ్డిగారు, (ట్రస్టీ) కాపువీధి-నెల్లూరు |
| 24.4.81 | శుక్రవారం | | | అవరోహనం (చప్పరం) | శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డిగారు సిటీ మెడికల్ స్టోర్సు ట్రంకురోడ్ నెల్లూరు. |

బంగారు గరుడసేవ ఉత్సవము బంగారు గరుడవాహనముపై అతి వైభవముగా జరుగును.

### సంగీత కార్యక్రమములు

18.4.81 శనివారం, 19.4.81 ఆదివారం సా 7.00 గంటల నుండి నాదస్వర కచ్చేరి. శ్రీ కె. వి. నారాయణస్వామి అండ్ పార్టీ బెంగుళూరువారిచే

19.4.81 ఆదివారం రాత్రి 9.00 గంటల నుండి వీణాకచ్చేరి, కుమారి కె. పద్మావతి నెల్లూరు.

20.4.81 సోమవారం రా. 8.00 గంటలకు హరికథాకాలక్షేపము, శ్రీ ముదునూరు సదాశివశాస్త్రి భాగవతార్.

21.4.81 మంగళవారం సా. 7.00 గంటలకు మాండోలిన్ కచ్చేరి మాస్టర్ ఆర్. శ్రీనివాసరావు.

22.4.81 బుధవారం రా. 8.00 గంటలకు మీరాబాయి హరికథ, శ్రీమతి సి.హెచ్. భవానిబాయి భాగవతారిణి నెల్లూరు.


23.4.81 గురువారం రా. 8.00 గంటలకు శ్రీమతి సి.హెచ్. భవానిబాయి భాగవతారిణి గారిచే హరికథ, పద్మవ్యూహం (వీరాభిమన్యు)

24.4.81 శుక్రవారం రా. 8.00 గంటలకు నాటికలు : రసమంజరి ఆర్ట్సు నెల్లూరు, మూలాపేట వారిచే 1. ఈ స్మృతి బ్రతుకులు, 2. సినిమా పిచ్చోళ్ళు, 3. ఏకపాత్రాభినయం.

1. శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు మేనేజింగ్ ట్రస్టీ. 2. శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డిగారు
3. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డిగారు 4. శ్రీ మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డిగారు
5. శ్రీ మజ్జిగ చంద్రమౌళిరెడ్డిగారు శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థాన ధర్మకర్తలు.

యం. నరసింహారెడ్డి
మేనేజరు

# ప్రారంభోత్సవం




## సదరన్ సిట్రస్ ప్రొడక్ట్స్-గూడూరు

### 22-4-81 తేది బుధవారం సా॥ 6 గంటలకు జరుగుతుంది.



ప్రారంభకులు :

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖామాత్యులు

**శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి**

అధ్యక్షులు :

**శ్రీ ఎ. వల్లియప్పన్** I. A. S.

మేనేజింగ్ డైరెక్టర్,

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్.

ఈ పరిశ్రమకు వ్యవసాయము మూలాధారం

ఇందులో తయారగునవి ఆహారపు పదార్థాల తయారీలలోను. మందులు తయారీలో మూలపదార్థములుగాను, ఔషధములు తయారుచేయుటకును ఉపయోగపడి ఎంతో విదేశ మారక ద్రవ్యమును పొదుపు చేయును.

ఈ పరిశ్రమలో తయారగునవి : పెక్టిన్ ఐ. పి. 250 గ్రేడ్ నుండి 150 గ్రేడ్ వరకు
లైమ్ ఆయిల్, సోడియమ్ సిట్రేట్, కాల్షియమ్ సిట్రేట్ మొదలగునవి.

అందరికీ ఆహ్వానాలు పంపాము. ఈ శుభసమయంలో మీరు విచ్చేసి
మమ్ము ఆశీర్వదించ ప్రార్థన.

మీ రాక నాకాంక్షించు

ఎస్. వి. మహీధర్ రెడ్డి,
మేనేజింగ్ డైరెక్టర్.

యం. శివకుమార్ రెడ్డి,
డైరెక్టర్.

యం. నరేంద్రకుమార్ రెడ్డి,
డైరెక్టర్.

సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, యం. రామరాఘవరెడ్డి అభినందనలతో

# బూతుసినిమాలు, పోస్టర్లను ఇక ప్రేక్షకులే అరికట్టాలి!

'అవసరానికో అమ్మాయి'
'గాను పికాని - కన్నెపిల్లలు'
'నక్షత్రంలో ఒకరాత్రి'
'కాంక్ష'
'ఆమె మధుర రాత్రులు'

—ఇవన్నీ తెలుగు సినిమా టాకీలు. తెలుగుపేర్లు తగిలించుకున్న మలయాళ చిత్రాలు. వీటి అసలు నామధేయాలేమిటో మనకు తెలియదుగానీ, తెలుగులోకి తర్జుమా అయినవన్నీ యిట్లా పరమ చెత్త, వట్టి బూతు చిత్రాలుగా తయారవుతున్నాయి. పేర్లే కాదు. వాల్ పోస్టర్లయితే యింకా ఘోరం. స్త్రీని బూతు బొమ్మగా ప్రదర్శించడంలో అవి ఒకదాన్నొకటి మించిపోతున్నాయి.

ఇటీవలం విపరీతంగా ఆంధ్రదేశంమీదికి దండెత్తివచ్చి, తెలుగువారి రసహృదయాలను అపరిమితంగా ఆకర్షించి ఆకట్టుకొంటున్న సదరు చిత్రరాజములలో నిజానికి ఎంత బూతున్నదో మంత్రులకే తెలియదుగానీ వాటిమీద మోజుమాత్రం రోజురోజుకూ పెరిగిపోతూంది. ఒక వర్గం పత్రికల్లో, మార్నింగ్ షో వేసినా, హాళ్ళు కిటకిటలాడుతూవుంటే, ఆ ఈ సినిమాల ప్రభావం మన ప్రేక్షక మహాశయులమీద ఎంత ఎక్కువగా వుందో ఊహించుకోవచ్చు.

ఐతే నిజానికి వీ బూతుసినిమాలేనా అంటే, కావచ్చు, కాకపోవచ్చు. మలయాళ చిత్రాలకుకూడా, ఇతర భాషా చిత్రాలకు మాదిరే, సెన్సారు, గిన్సారు వుంటుంది గనుక, అవి ఆ నిబంధనలకు లోబడి తయారైన చిత్రాలే అయివుంటాయి. కానీ వీటి తెలుగుకోసం దిగుమతి అయ్యేవరికి బూతుబొమ్మలనే ముద్ర పాపులరం తగ్గిపోయినా తయారవకుండ వచ్చు. అటువంటి చిత్రాలనట్ల పెరగు తన 'ఒరిజినల్' పట్టి, ఆ పేర్లు, ఆ పోస్టర్లు తయారుచేస్తున్నా ఆశ్చర్యంలేదు. ఉదాహరణకు 'అవసరానికో అమ్మాయి' అనే సినిమాకు మలయాళంలో అదే అర్థం వచ్చే పేరు ఉండకపోవచ్చు. పైగా ఆ వాల్ పోస్టర్లలో కనిపించే బూతుదృశ్యం ఆ సినిమాలో అసలు లేకపోవచ్చు. ప్రేక్షకుల్ని ఆకర్షించడానికి డిస్ట్రిబ్యూటర్లే ఈ

> ఈ సెక్సు బొమ్మలదాడి నుంచి, ఈ అశ్లీల ప్రకటనల వేడినుంచి ప్రేక్షకులు తమను తామే రక్షించుకోడానికి ఉద్యమించక తప్పదు!

దగుల్బాజీ తర్జుమాలకు దిగజారివుండనూ వచ్చు.

ఐనా పీటీమీద ఆడుతున్నదే లేకపోతుంది. సినిమాలకైతే సెన్సారుండేవాళ్ళుంటికానీ, వాల్ పోస్టర్లకు ఆంక్షలేవీ వున్నట్టులేదు. వాట్ని గోడలకుఅంటించిన తర్వాత, బుద్ధిపుట్టి, జిల్లాఅధికారి చర్య తీసుకోవచ్చునట. కానీ ఇట్లా ఏజిల్లా అధికారి చర్యతీసుకున్న దాఖలాలు యింతదాకాలేవు.

సినిమాల్లో వచ్చుబూతుంటే, అది సినిమాకువెళ్ళినవారికే అనుభవైకవేద్య మవుతుంది. కానీ వాల్ పోస్టర్లలో ఒళ్ళు పారేసుకునే అమ్మాయి దారినపోయే అందరికీ ఒద్దన్నా తన నగ్నసౌందర్యాన్ని ప్రదర్శిస్తుంది. చూడకూడదనుకున్నా కంటబడే ఘోరమైనదృశ్యం అది. దారిపొడవునా, అడుగడుగునా 'అవసరానికో అమ్మాయి' తారసపడి, 'కాంక్ష' రగుల్చుతుంటే, ఇక ఈ సాదాసీదా ఏమైపోవాలి? ఉదయాన్నే బడికి బయలుదేరిన పదేళ్ళపిల్లవాడు వీధిగోడలమీద ఈ దృశ్యం కంటబడితే, వాడి చిన్నారి మనసులో రేగే ఊహలకు ఎవరు బాధ్యులవుతారు? వయస్సుకుమించిన ఆలోచనలతో అర్థంకాని కోర్కెలతో, పుస్తకంలో అక్షరాలకుబదులు 'కాంక్ష' కనబడితే, ఇక వాడి భవిష్యత్తుకు భద్రతేమిటి? కాలేజికి వెళ్ళడానికి వీధిమలుపు తిరిగిన విద్యార్థినికి ఎదురుగా "అవసరానికో అమ్మాయి" కనబడి వెనకనే వెకిలినవ్వులు వినబడితే, ఆమె కనుకొలకుల్లోనించి కన్నీటిబొట్లు పడవ గలిగేదెవరు?

ఇది సాంస్కృతిక కాలుష్యం. ఐతే యిది మన తెలుగుసినిమాల్లోమాత్రంలేదా,

—కొరవ 10వ పేజీలో

# వేడుక వుత్సవంలోనే వుపన్యాసాల్లో లేదు

నెంబరినేసరికి ఎటులేన్నా వాలు గైడు సినిమాలవల్ల వచ్చిన రైలులోనే తిరుగుబాటు అవుతున్న ఈ గడ్డురోజుల్లో ఒక తెలుగుసినిమా నూరురోజులపండుగ చేసుకోగల్గడం అరుదేకాదు, అపురూపం కూడా! ఒక్కచిత్రం శతదినోత్సవంతోనే సినిమాలకళ ఉత్థం పూస్తుందన్న వెర్రి భ్రమ లు ఎవరిలో నూలేవుకాని, ఒక్క నిర్మాత అయినా గట్టునపడ్డాడని సంతోషించాలి.

ఈ కొత్తసంవత్సరం శతదినోత్సవ ఐశ్వర్యానికి నోచుకున్న తొట్టతొలిచిత్రం శ్రీవారిముచ్చట్లు. ఆఉత్సవం 12 తేది నెల్లూరు కావేరి థియేటర్ లో జరిగింది. చిత్రించకున్నా వేడుకగావున్నాయి, ఉత్సవాలు.

ఈ వేడుకకు "ఆంధ్రుల అభిమాన నటుడు" అక్కినేని నాగేశ్వరరావు విచ్చేసారు. ఆయన ఈచిత్రంలో హీ... కాంట్రి రాకతప్పదనుకోండి. ఆ ... రాకతో, నెల్లూరులోని అభిమాన ... రాలు వేనకువేలు వేలంవెర్రిగా ఏ ర... బడ్డారు. ఆరెక్కడి జనం - ...


> నెల్లూరులో
> 'శ్రీవారి ముచ్చట్లు'
> శతదినోత్సవం

కాదు, కోర్టుహాలా పట్టలేనంతే వమ్మం... కొంతవరకు నయం. అభిమానుల నా... శ్వరరావు సందర్భంతో సంతృప్తిప... వెళ్ళారు; రభసలు రావిట్లు లేకుండా.

శ్రీ ఎన్. వి. బాలసుబ్రహ్మ... 'రసహీన' వ్యాఖ్యానంతో ఆరంభమై...

—కొరవ 10వ పేజీలో



# ప్రారంభోత్సవం

నెల్లూరు యం. ఎల్. ఏ. శ్రీ కె. వి. సుబ్బారెడ్డిగారు మా షోరూంను 13-4-81 తేది ప్రారంభించి మొట్ట మొదట

## 'భారత్ టి. వి. సెట్' ను

మురళీకృష్ణ ప్రొప్రయిటర్ శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి అందజేసిన సందర్భంలో యం. ఎల్. ఏ గారికి, గోపాలయ్యగారికి, విచ్చేసి ఆశీస్సులందజేసిన స్నేహితులకు అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేస్తున్నాము.

పార్టనర్స్ : కె. ఎస్. ప్రకాష్. డబ్ల్యు. బాబు.



నెల్లూరు జిల్లా ఆథరైజ్డ్ డీలర్స్ : భారత్ టి. వి. Bharat T. V.

సేల్స్ అండ్ సర్వీస్

# క్రౌన్ టి. వి. సెంటర్

మురళీకృష్ణ భవన్ దగ్గర్లో - నెల్లూరు.

---

పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో

# గూడూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల స్వర్ణోత్సవం

23-4-81 గురువారం సా॥ పాఠశాల ఆవరణంలో స్వర్ణోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూశాఖామాత్యులు గౌ॥ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారు

## స్వర్ణోత్సవ కార్యక్రమాలు

- ★ సాయంత్రము 4 గంటలకు పూర్వ విద్యార్థుల సమావేశం (పూర్వ విద్యార్థిసంఘ అధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణయ్య అధ్యక్షతన జరుగుతుంది)
- ★ 5 గంటలకు తేనీటి విందు, ★ 6 గంటలకు ప్రహరీగోడకు ప్రారంభోత్సవము
- ★ 6.30 గంటలకు స్వర్ణోత్సవ కార్యక్రమాల ప్రారంభము.
- ★ రాత్రి 8.30 నిమిషాలకు భారతీయ సాంప్రదాయిక నృత్య ప్రదర్శన జయప్రియ నృత్యాలయము మద్రాసువారి ఆధ్వర్యంలో.

  నృత్యకళాకారిణి : ప్రఖ్యాత నర్తకి కుమారి జయప్రియ
- ★ పూర్వ విద్యార్థుల సంఘం ఈ సందర్భంగా ప్రహరీగోడ నిర్మాణానికి సహకరించిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.
- ★ కాలవ్యవధి లేనందువల్ల అందరి చిరునామాలు తెలియని కారణం చేత ఇలా పత్రికాముఖంగా అందరినీ ఆహ్వానిస్తున్నాము. దాతలు, విద్యార్థులు అభిమానులు మరచిపోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ప్రార్థిస్తున్నాము.
- ★ ఇది మన పాఠశాల స్వర్ణోత్సవం మన కందరికీ ఆనందోత్సవం.
- ★ మీ రాక కోసం ఎదురు చూస్తూ మీ ఆశీస్సుల కోసం వేచివున్న.



నర్తకి కుమారి జయప్రియ

—పూర్వ విద్యార్థి సంఘం.